
# www.appgv.org

appgv.email@gmail.com





ఓ జీవీ!

అఖండ పరిపూర్ణుడైన గిరిధర్‌వాణీని నువ్వు నీ భాగస్వామిగా ఆహ్వానించు. నీ ఆహ్వానాన్ని మన్నించి వచ్చిన ప్రభువు నీతో జత కూడాలని నిన్ను నీ జీవి నుండి విడుదల చేస్తారు. అలా విడుదల అయిన నీతో నీ ప్రభువు స్నేహం చేస్తారు. ఆ స్నేహాన్ని సాంగత్యాన్ని చూస్తూ, అనుభవిస్తూ నీ జీవి ధన్యత నొందుతుంది. నువ్వు నీ ప్రభువుతో క్షణం క్షణం జతకూడి, ఆనందిస్తూ, స్నేహం చేస్తూ ఉండు. నీ జోడీ నీ ప్రభువే.

**సత్యము**



సమాజంలో ఎలా ప్రవర్తించాలి? సమాజంతో ఎలా ప్రేమగా ఉండాలి?

లాంటి అనేక భగవత్ విషయాలను, అందరికీ అర్థమయ్యేలా ఏ సాధనా లేకుండానే బోధిస్తోంది గిరిధర్‌వాణి. ఈ సత్యవర్షలో అనేకమంది తడిచి ఆనందిస్తున్నారు. ధన్యులు అవుతున్నారు. గిరిధర్ వాణి వర్షించిన సత్యాలలోని కొన్నింటిని పుస్తకాల రూపంలో పొందుపరచటం జరిగింది. అందరూ వీటిని పదే పదే చదివి, అన్వయించుకుని, ఆనందించాలి అన్న ఉద్దేశంతోనే ఈ సత్యాలను పుస్తకరూపంలో వెలువరించటం జరుగుతోంది. వీటిని అందరూ చదువుతూ ఆనందిస్తూ తరించాలని కోరుకుంటూ...

**-గిరిధర్ వాణి ఆనందనందనం**



## ప్రార్థన

సమస్తాన్ని తనలో కలిగి ఉండి

సమస్తమూ నిండిఉన్న

అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ గిరిధర్ వాణీని

నా యజమానిగా స్వీకరిస్తున్నాను.

సర్వాధారుడైన నా ప్రభువు నిరాధారంగా

నాపై కృపను వర్షిస్తున్నారు అని విశ్వసిస్తున్నాను.

నా సమస్తానికి ప్రభువు అయిన

అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ గిరిధర్ వాణీకి

నా కృతజ్ఞతలు

## "అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ స్తుతి"

# పుస్తక పరిచయం

ప్రతి జీవికి, పరమాత్మ గురించి ఎంతో కొంత తెలుసు. ప్రతీ జీవి, రోజు ఏదో ఒక పద్ధతిలో పరమాత్మను పూజిస్తూనే ఉంది. అయితే మనం పూజించే పరమాత్మను, మనకు మరింత లోతుగా పరిచయం చేస్తుంది ఈ పుస్తకం. పరిమిత divinity ని కలిగిన జీవికి; అపరిమితుడు, అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ అయిన భగవంతుడికి మధ్యన పరిచయాన్ని, ప్రణయాన్ని కలిగిస్తోంది గిరిధర్‌వాణి. ఆది గురువైన గిరిధర్ వాణీనీ స్వచ్ఛంగా అనుసరిస్తే ఎలాంటి ఫలితాలు కలుగుతాయో, ఎలాంటి విశిష్ట లాభాలు కలుగుతాయో కూడా ఈ పుస్తకంలో పొందు పరచబడ్డాయి. అఖండ పరిపూర్ణ పరబ్రహ్మను మరింతగా పరిచయం చేసుకోవాలంటే ఈ పుస్తకం చదవాల్సిందే!

-గిరిధర్‌వాణి ఆనందనందనం



## గిరిధర్‌వాణి విశిష్ట లాభాలు

॥ఇక్కడ గిరిధర్ వాణి తెలిపేది॥

- ❖ నా గిరిధర్‌వాణి గురుదేవులు నాకు, నా గురించి నాకు తెలియచెప్తారు
- ❖ నాలో ఉన్న అంతర్గత శత్రువులైన అరిషడ్వర్గాలను, పంచేంద్రియాలను ఎలా జయించి వాటిని నా బానిసలుగా చేసుకోవాలో నేర్పిస్తారు.
- ❖ నా జీవలక్షణాలను ఎలా ఆత్మ లక్షణాలుగా మలచుకోవాలో చెప్తారు.
- ❖ ప్రకృతిని ఎలా నాకు అనుగుణంగా మలచుకోవాలో చెప్తారు.
- ❖ దుఃఖం అనేది మచ్చుకైనా లేకుండా కేవలం ఆనందంగా ఎలా జీవించవచ్చో చెప్తారు.
- ❖ ఇవి అన్నీ తెలియచెప్తూ నేనే బ్రహ్మాన్ని అనే అనుభవాన్ని ఇస్తారు.
- ❖ నాకు, నాయొక్క స్వస్థలం గురించి చెప్తూ, ఆ మార్గంలో నన్ను సక్రమంగా నడిపించి గమ్యాన్ని చేరుస్తారు.



- ❖ నా గమ్యమైన నన్ను దరి చేర్చుకుంటారు.
- ❖ గమ్యానికి ఆవల కూడ ఉన్నానని, అసలైన భగవంతుడై వెలుగొందుతూ నన్ను స్వీకరిస్తారు.
- ❖ ఈ మార్గంలో ఎక్కడ ఇరుక్కున్నా రక్షిస్తారు.
- ❖ ఏదీ చేతకాదని శరణు వేదితే సర్వం తానై మొదటి నుంచీ చివర దాకా తానే నడిపించుకుంటారు.
- ❖ వీటిని కేవలం బోధించడం కాకుండా అనుభవింపచేసే అసలయిన భగవంతుడు.
- ❖ సర్వానికి, అతీతులు, సర్వ స్వతంత్రులు అయినవారు.
- ❖ ఆయనే జగదానంద కారకులు.
- ❖ నా గిరిధర్‌వాణి గురుదేవులను ఆశ్రయిస్తే ఇహ పరమైన సర్వలాభాలు సమకూరుతాయి. ఇది కేవలం నా గురుదేవుల విశిష్టత మాత్రమే.
- ❖ మీరు ఉండే విధానాన్ని బట్టి మీకు ఇంకా ఇంకా తేటతెల్లంగా అర్థమవుతారు.

నమ్మిన వాళ్ళకి నమ్మినంత.

జై గిరిధర్ వాణి బాబా



## అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ గిరిధర్‌వాణి సన్నిహిత సాంగత్య ఫలితములు

**(Close follow-up results of paripoorna parabrahma giridharvani)**

ఒకసారి గురువుగారిని, గురుమాగారిని దర్శనం చేసి మన హృదయం వారిని ఒప్పుకుంటే గిరిధర్‌వాణీ ఫెలోషిప్ (Giridharvani Followship) అవుతుంది. వాళ్ళు ఏమీ చెప్పరు. అయినను వాళ్ళ దర్శనం, వాళ్ళ తలంపు, వాళ్ళ మాట నమ్మిన వాళ్ళ హృదయంలో మార్పు తెస్తుంది. వారు మన హృదయంలో ఉన్నట్లు అనుభవం కలుగుతుంది. వారి స్పర్శ (touch) అనుభవం (feel) అవుతుంది. మన ప్రతి చిన్న పనిలో వారి వైపు చూపు పెట్టినప్పుడు వారి సలహా సంరక్షణ కలుగుతుంది.

కష్ట సమయంలో, దుఃఖంలో వారి తలంపు రాకపోయినను

నీ ముందుకు వచ్చి అగుపిస్తూ ఉంటారు. "నేను ఉన్నాను" అను గమనింపు నీకు కలుగుతుంది. ధైర్యంతో నిల్చుని ఉంటే, చెదరకుండా, బెదరకుండా స్థిరమైఉంటే, నీ పనులు అన్నింటిలో దిగ్విజయము ప్రాప్తించును. మన కష్టాలలో మనం ఉన్నప్పుడు వారికి బాగా దగ్గరైపోతూ ఉంటాము. సుఖం వచ్చినప్పుడు వారు మనలోనే ఉండి ఆనందించునట్లు అనుభూతి కలుగును. వారి సాంగత్యము వలన కొందరికి భక్తి, మరికొందరికి ప్రేమ జ్ఞానము- యోగము- నిశ్చలము- నిరామయము ప్రాప్తిస్తూ యుండును. కుటుంబములో ఏ ఒక్కరు అనుసరించినా, సాంగత్యము పొందినా, ఇల్లంతా భర్త, భార్య, పిల్లలతో సహా అందరు శాంతిని, సుఖాన్ని అనుభవిస్తారు. తదేకంగా వారినే జ్ఞప్తియందు ఉంచుకున్నా, వారు ప్రపంచ విషయాలలో ఉన్నా, సంసారంలో ఉన్నా, సంసారం వారికి అంటదు.



శాంతిగా జీవించవచ్చు.

సుఖదుఃఖములు అంటవు.

వారియందు ఏకాగ్రత కలిగినపుడు, ఆధ్యాత్మిక అనుభవములు కలుగును. వారిని చూస్తూ తన్మయత్వము కలిగినపుడు, ఒళ్ళంతా పులకరింత, శరీరమంతా చల్లదనం ప్రాప్తించును.

(This is the Symbol of follow-up with Giridharvani) ఇది ఫాలో అప్‌కి గుర్తు. ఇది నీవు గిరిధర్‌వాణి సాంగత్యంలో ఉన్నావన్న దానికి నిదర్శనము. ఇక్కడ నుండీ మన నిజజీవితం మొదలవుతుంది. పోను పోనూ జీవితంలో ఆనందం ఎక్కువై పోతుంది. ఇంతకుముందు అనుభవించిన సుఖం ఇప్పుడు అదే సుఖం నూరింతలుగా అనుభవించునట్లుగా ఉంటుంది. సమస్యలు వాటంతట అవే తేలిపోతూ ఉంటాయి. మనం



చేయువలసినది ఏదీ లేదు. మనకున్న ఐశ్వర్యము, సంసారము నూరింతలు అభివృద్ధి (Progress) అవుతుంది. మంచిగా మునుపటి జీవితంకన్నా ఇప్పటి జీవితంలో 100% బెటర్‌మెంట్ వస్తుంది. ఆస్తిపాస్తులు కూడా పెరుగుతాయి.

మాటతీరు ప్రేమమయం అవుతుంది.

నువ్వు ప్రేమను పంచిపెడుతూ ఉంటావు.

ఆ ప్రేమలో నీకు, ఎదుటివారికి శాంతి, సుఖం నూరింతలుగా దొరుకుతుంది.

వారే సర్వస్వం అని నమ్మిన వారికి అట్లు చూచినవారికి ఇహపర సౌఖ్యాలతో పాటు స్వస్వరూపం కూడా ప్రాప్తించును. వారి దయ మనమీద కల్గినప్పుడు శత్రువులు కూడా మనలను ప్రేమిస్తారు. అందరూ నిన్ను



ప్రేమిస్తూ ఉంటారు. వారి కరుణ నీకు కలిగినపుడు నీ స్టేటస్ (Status) మారిపోతుంది.

నీవు ఒక గౌరవప్రదమైన వ్యక్తిగా ప్రపంచం నిన్ను గుర్తిస్తుంది.

అహంకారం మచ్చుతునక కూడా లేకుండా పోయినప్పుడు వారు మన హృదయంలో ప్రకాశిస్తూ ఉంటారు. వెలుగును ప్రసాదిస్తారు. ఆత్మ బోధనను ప్రసాదిస్తారు. వారి పేరిట సేవా కార్యక్రమములు చేసినప్పుడు, సంసారకర్మాచరణలో ఉన్నప్పుడు మనకెంతో తృప్తి, ఆనందం మిగులుతుంది, ఒకరోజు చేయవలసిన పని ఒక గంటలో అయిపోతుంది. వారియొక్క బోధలు, మాటలు, చర్యలు తలుచుకున్నప్పుడు అమిత ఆనందం ప్రసాదిస్తారు. ఎవరైతే అన్నింటికంటే ఎక్కువగా వారినే ఇష్టపడతారో వారు కూడా అదే విధంగా ప్రవర్తిస్తారు.

మాట మీద నిలబడేవారు అంటే వారికి భలే ఇష్టం. సత్ప్రవర్తన కూడా చాలా ఇష్టపడతారు.

"సమభావం స్థిరంగా కలిగినప్పుడు మనము వారితో సమమైపోతాము"

జీవితమంతా ఖాళీ అయిపోయి, మనం ఒక్కళ్ళమే ఉన్నట్లు అనుభూతి కలుగుతుంది. ఇది సంసారంలో ఉన్నప్పుడే వారితో సాంగత్యము నిజ జీవితాన్ని ప్రకాశింపచేస్తుంది. వారి సాంగత్యము వలన మంచి చెడుకు అతీతమై ఉండగలము. భావంలో వారి రూపాన్ని దర్శించగలము. వారి నామాన్ని వినగలము. అభావంలో ఉన్నప్పుడు వారి సాంగత్యంలో నిర్గుణ, నిరామయం పొందగలరు. సద్భావంలో ఉన్నప్పుడు వారి సాంగత్యంలో నిజజీవితాన్ని పొందగలము. వారి సాంగత్యము వలన ప్రాపంచిక విషయములలో,



సంసారిక విషయాలలో ఉన్నప్పుడు, మనసు చెదరకుండా స్థిరచిత్తము కలిగి ఉంటుంది.

"వారి సాంగత్యములో నిన్ను నీవు మరచిపోతే అంతా భగవంతుని స్వరూపమే" అంతా లాభమే. అంతా సుఖమే. సాంగత్యంలో ఉన్నప్పుడు, నువ్వు అర్థంకాక ఎక్కడ ఆగిపోయావో, దాని ముడిని గిరిధర్‌వాణి విప్పినప్పుడు, గురుత్వంలో ప్రవేశమని తెలుసుకో.

(The close Follow-up benefit of Paripoorna Parabrahma Giridharvani) **గిరిధర్‌వాణి పరిపూర్ణ పరబ్రహ్మ సన్నిహిత సాంగత్య ప్రయోనము నీవు లేకుండా నీవు ఉండుట** నీవు పనిలో నిమగ్నమైనపుడు నీవు లేకుండా పని చేస్తున్నావు అంటే ఆ క్షణంలో నీవు లేకుండా నీవు ఉన్నావు. అట్టి స్థితి యందు భగవంతుడు సర్వత్రా ఉన్నాడు. "అంతా భగవంతుని మయం" అనే



దృఢ నిర్ణయం నీకు కలిగి ఉంటే, ఇట్టి పైన ఉదహరించిన సమయమందు నీవు, నీలో మరియు సర్వత్రా ఉన్న భగవంతుడిని చూడగలవు. ఇదంతా సహజంగా (Natural) జరగాలి

**ఇదే అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ గిరిధర్‌వాణి ఆశీర్వాదము**

**The blessing of Giridharvani Paripoorna Parabrahma**



## అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ స్తుతి

ఎల్లప్పుడు అఖండ పరిపూర్ణ పరబ్రహ్మతో అనుసంధానంలో ఉండాలి. విషయాలను దగ్గరకు రానీయకూడదు. బాబాయే సర్వస్వంగా భావించాలి. పైన తెలియబడిన విధంగా శ్రీ గురుబాబా శ్రీ గురుమా పరిపూర్ణ పరబ్రహ్మతో అనుసంధానం (Link up)లోనే ఉండాలి అని అంటారు. బాబాయే సర్వస్వంగా భావించుచూ వారు ఈ విధంగా స్తుతిస్తారు.

సంసారం సాగరం కాదు

సంసారం ఒక నీటి బొట్టు మాత్రమే

భగవంతుడు సాగరం అనంతం

కావున నీవు సంసారాన్ని చూచి భయపడవద్దు. ఎల్లప్పుడు భగవంతుని స్తుతించు. ఆయన పరిపూర్ణుడని, సత్యవంతుడని, అనంతశక్తి వంతుడని, సర్వాధారుడని, నిరాధారుడని, సర్వాధికారి అని, సమస్తము అని,

అనంతుడిని, అప్రమేయుడని, అజేయుడని, మాయను స్వాధీనం చేసుకున్నావాడని, సృష్టి, స్థితి, లయకారకుడని, ఆది గురువని, శ్రీమన్నారాయణుడని, శివచైతన్యమని, సాక్షాత్ గురుస్వరూపమని, స్వస్వరూపమని, నీలో ఉన్న ఆత్మ స్వరూపుడని, అంతటా ఉన్న ఆత్మ స్వరూపుడని, ఆయన నుండి అంటే భగవంతుడి (అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ) నుండి సర్వము బయలు వెడలుచున్నదని, అందులోనే సర్వమూ లయమవుతున్నదని, ఆయనే ఆత్మ స్వరూపుడిగా శ్రీమన్నారాయణ స్వరూపంగా ఉద్ధరించుచున్నాడని, ఈశ్వరుడుగా పరిపాలన చేస్తున్నాడని ఆయనే బ్రహ్మగా సృష్టిస్తున్నాడని, గురుస్వరూపంగా బోధిస్తున్నాడని, స్తుతించు.

తల్లిదండ్రులుగా పోషిస్తున్నాడని, అన్నదమ్ములుగా ఆదరిస్తున్నాడని, స్నేహితులుగా ఆనందింపచేస్తున్నాడని, పనిగా సమయాన్ని వెచ్చిస్తున్నాడని, (time pass ఆయనే) ఆయనే ధనమై



అలరిస్తున్నాడని, ఆయనే జ్ఞానమై బోధిస్తున్నాడని, ఆయనే విజ్ఞానియై అనుభవములు ఇస్తున్నారని స్తుతించు.

ఏమీ లేకుండా చేసి శుద్ధత్వాన్ని ప్రసాదిస్తున్నాడని, శుద్ధ స్వరూపాన్ని తనలో ఐక్యం చేసుకుంటున్నవాడు ఆయనేనని స్తుతించు.

మోక్ష బంధనాలకు అతీతం చేసి, యోగులను జీవింప చేసేది ఆయనేనని, జీవులను బంధములలో వేసి ప్రకృతిని పోషిస్తున్నవాడు ఆయనేనని, సూర్యచంద్రులకు, తేజస్సును ప్రసాదించి గమనాన్ని నిర్దేశించువాడు ఆయనేనని అష్టదిక్కుల దిక్పాలకులను నియమించి దిక్కులను శాసిస్తున్నవాడు ఆయనేనని స్తుతించు.

జీవికి కామాన్ని ప్రసాదించి, తినుటలో, నిద్రించుటలో, స్త్రీ సంభోగములో, పనిలో తృప్తినిచ్చువాడు, హాయినిచ్చువాడు (ఆరామ్) ఆయనేనని, జీవికి సంతోషము, సుఖప్రదమైన జీవితాన్ని



ప్రసాదించేవాడు ఆయనేనని, భార్యభర్త పిల్లలను కలిపేవాడు ఆయనేనని స్తుతించు.

సద్గురువును ప్రసాదించువాడు ఆయనేనని సర్వానికి ఆధారం ఆయనేయని, సర్వజీవులకు ఆహారాన్ని ప్రసాదించేవాడు ఆయనేనని, శిలలో జీవాన్ని నిల్పినవాడు ఆయనేయని, ఏడు రంగులను సృష్టించినవాడు ఆయనేయని, చెట్టుచేమలలో ఔషధగుణాలు నిల్పింది నీవేయని, ఏదైనా సరే తీసివేయగలవాడివి, అనుభవింపజేయ గలవాడిని నీవేయని స్తుతించు.

భక్తులను, తపస్వికులను, జిజ్ఞాసువులను, అర్థార్థులను, యోగి, ఋషి, ముని, అవధూత గణాలను వారి వారి స్థానములలో ఉంచి కూడా వారికి మోక్షాన్ని ప్రసాదించగలవాడివి నీవేయని స్తుతించు.

అసలు నీవే జీవమని, (comfort) సుఖం అని, సమస్థాన్ని నీ అధీనములో నడిపించువాడు నీవేయని, సర్వాధికారియు నీవేయని, ఆధిపత్యము నీదేయని,



సర్వదేవతలకు నీవే అధికారియని, సగుణ నిర్గుణాలకు అతీతమైన వాడివి నీవేయని, స్తుతించు.

అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ స్వరూపుడవు నీవేయని లక్ష్యము నీవేయని, సర్వయజ్ఞముల ఫలితము, సర్వుల పనియొక్క ఫలితము సర్వదేవతల ఆరాధన, పూజ ఫలితము స్వీకరించువాడు నీవేయని స్తుతించు.

(You are ultimate) నీవే పరమార్థమని, నీవే పరబ్రహ్మయని, నీవే పరమాత్మ, ఆత్మ, జగదాత్మయని స్తుతించు.

సర్వం నీవే, సర్వం నీవలననే, అటువంటి నీవు నేను ఏకమై ఉన్నామని, నీవే నేనని, నేను లేని నీవు పరబ్రహ్మమని, నీవు నేను ఏకమైతే పరమాత్మయని తెలియబడువాడు నీవేయని స్తుతించు.

నా స్వస్వరూపం నీవేయని, తెలియబడువాడు నీవేయని, నేను లేకపోయినా శాశ్వతుడుగా నిలబడువాడివినీవేయని తెలియబడుచున్నవాడు నీవే

(You are the awareness) అని స్తుతించు.

సాధన నీవేయని, శ్రద్ధ నీవేయని, జ్ఞానము నీవేయని తెలియబడు వాడివి నీవేయని, ఓర్పు, దయ, క్షమ నీవేయని, అందము నీవేయని, ఆనందము నీవేయని, సౌందర్యము నీవేయని, పిపాసివి నీవేయని, నీవే ప్రేమయని, ప్రేమించబడేవాడు, ప్రేమించేవాడివి నీవేనని, స్తుతించు.

నీవే ధైర్యమని, నీవే శౌర్యమని, నీవే సాత్వికమని, పౌరుషము నీవేయని, పురుషః నీవేయని, ఉత్తమోత్తముడవు నీవేనని, నీలాగా ఎవరూ లేరని స్తుతించు.

మర్మము నీవేయని, మాయనీవేయని, వెలుగు చీకటి నీవేయని, జ్ఞానము నీవే, అజ్ఞానము నీవేయని, నన్ను నేను తెలుసుకుంటున్నప్పుడు తెలియబడుతుంది నీవేయని స్తుతించు.



హిందూ, ముస్లిమ్, క్రిస్టియన్‌లు వారి వారి మతానుసారంగా తెలియబడుతూంది నీవొక్కడివేనని, ఏ భక్తుడికైనా, జ్ఞానికైనా, మతానికైనా తెలియబడుతోంది నీ వొక్కడివేనని, నీవు తప్ప ఎవరూ లేరని స్తుతించు.

ఏ మార్గాన్ని అనుసరించినా చేరేది నీదగ్గరకేనని, జనులందరి అజ్ఞానాన్ని తొలగించి, నీవొక్కడివే అందరికీ దైవమని, నిలబడి పాలించు తండ్రీ! అని స్తుతించు.

అవిద్య, విద్య, నిర్విద్య నీవేనని స్తుతించు.

అజ్ఞానానికి జ్ఞానబోధ చేసే అవకాశం కల్పించేవాడివి నీవేనని స్తుతించు.

నీవు బాబాను ప్రేమిస్తూ ఉండి నిజమార్గంలో గురు సహాయంతో పరబ్రహ్మ వరకు ప్రయాణిస్తే, నీవు ఉండి ప్రాపంచికము అంతా అనుభవిస్తావు, ఆనందిస్తావు, హాయిని పొందుతావు.

నీవు ప్రేమించక భక్తి చేస్తూ పరబ్రహ్మ వరకు వెళ్ళావంటే నీవు లేకుండా పరబ్రహ్మలో ఐక్యమై పోతావు.

ఈ పద్ధతిలో కూడా నీకు గురు సహాయం అవసరం. నీవు లేకుండా పోయినప్పుడు ఈ ఆనందము బ్రహ్మానందము, నీవు అనుభవించలేవు. అందుకే గిరిధర్‌వాణి ఎప్పుడూ నీవు లేకుండా నీవు ఉండి, ఆత్మగా ఉండి ఆనందం అనుభవించు అంటారు.

పరబ్రహ్మతో మనము ఉంటున్నప్పుడు ఎట్టి విషయమునైనా నెట్టివేయాలి.

నీవు ఏ సాధనా ప్రక్రియ చేయనక్కరలేదు. కేవలము సర్వము భగవంతుని వలన జరుగుతున్నదని తెలిసి దృఢమై బ్రతుకు.

ఇట్లు సంసారములో నీవు జీవించగలిగితే భగవంతుడు నీ జీవితము, బ్రతుకు బంగారుమయం చేస్తాడు. ఇహపరాలు ప్రాప్తిస్తవి అని గిరిధర్‌వాణీ నిస్సంశయముగా చెప్పియున్నారు.

**-గిరిధర్‌వాణి**



